వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 09 మే 2025


## ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**జమ్మలమడుగు, మే 8, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు ఆర్టీసీ ఉద్యోగులు వడదెబ్బకు గురి కాకుండా జమ్మలమడుగు డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్ ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ ఎండల కాలం నందు అధిక నీరు సేవించాలని ఉద్యోగులు ఎండా కాలంలో వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్యారేజీ ఏఎంఎఫ్ కంబగిరి స్వామి, రోశిరెడ్డి, కొండప్ప మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



## మహానాడు పనులు ఎమ్మెల్యే పరిశీలన

**కమలాపురం మే 08 ప్రభాతవార్త**

150 ఎకరాలు మహానాడు సభకు అయిదవ రోజు న ఎమ్మెల్యే పుత్ర కృష్ణచైతన్య రెడ్డి మహానాడు పనులను పరిశీలించారు. కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం పొలంలో దాదాపు 150 ఎకరాలు మహానాడు సభ కోసం జేసీబీ లతో కంపచెట్లు తొలగించి డోజర్లతో గుంటలు మిట్టలు లేకుండా చదును చేయిస్తూ కూలీలతో చిన్న చిన్న కంప లను తొలగించి (దాదాపు సిద్ధం చేసిన) సభా ప్రాంగణం అనునిత్యం ఎమ్మెల్యే సభా ప్రాంగనాన్ని పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు.



### అధికారిక లాంచనాలతో...

# మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు అంత్యక్రియలు

భారీగా పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు... అంత్యక్రియలలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి





**రాయచోటి, మే 08 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజంపేట మాజీ ఎంపీ మరియు రాయచోటి మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు అంత్యక్రియలు గురువారం అధికార లాంచనాలతో నిర్వహించారు. ఆయన అంత్యక్రియలకు తన నివాసం నుండి బస్టాండు బంగ్లా. తానా మాసాపేట మీదుగా పాత రాయచోటి నుండి ఊరేగింపుగా భారీ జన సందోహం మధ్య అంత్యక్రియలను అధికారులు లాంఛనంతో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గంలోని పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. రాయచోటి మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు నాలుగు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీగా గెలిచి రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేయడం జరిగిందన్నారు. నేడు ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి దేవుని ప్రార్థించారు.





### కురవంక గ్రామ ప్రజలకు

## నెరవేరిన ఎన్నోఏళ్ళ కల

సర్పంచ్‌ను అభినందిస్తున్న గ్రామ ప్రజలు



కొత్తగా నిర్మించిన బ్రిడ్జి

**మదనపల్లె, మే 8 ప్రభాతవార్త :**

కురవంక గ్రామ ప్రజలు రెడ్డీస్‌కాలనీ ద్వారా పట్టణంలోకి వెళ్ళాలంటే ఎన్నో ఏళ్ళుగా రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడేవారు. అలాంటిది ఎట్టకేలకు సర్పంచ్ పసుపులేటి చలపతి చొరవతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడం వల్ల ఆ గ్రామ ప్రజల ఎన్నోఏళ్ళ కల ఎట్టకేలకు నెరవేరింది. రెడ్డీస్‌కాలనీలోని భాస్యం స్కూల్ వెనుకవైపు నుంచి కురవంకకు వెళ్ళే మార్గంలో ఇరిగేషన్ కాలువ ఉన్నది. ఈ కాలువకు బ్రిడ్జి నిర్మించకపోవడం వల్ల కురవంక గ్రామ ప్రజలు రాకపోకలను సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కురవంక రోజు రోజుకు అభివృద్ధి చెందుతుండడం వల్ల ఆ ప్రాంతంలో అధికసంఖ్యలో నివాసగృహాలు ఉన్నాయి. వీరు రాకపోకలు సాగించాలంటే ఇండియన్ పబ్లిక్‌స్కూల్ మార్గాన పిఅండటి కాలనీ ద్వారా పట్టణంలోకి వచ్చేవారు. ఇరిగేషన్ కాలువపై సర్పంచ్ పెద్దబ్రిడ్జి నిర్మించడం వల్ల కురవంక గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరమైంది. రెడ్డీస్‌కాలనీలోకి ఆ ప్రాంత ప్రజలు వాహనాల ద్వారా ఈ బ్రిడ్జిపై సులభతరంగా ప్రయాణం చేయవచ్చు. త్వరలోనే ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చేతుల మీదుగా ఈ బ్రిడ్జి ప్రారంభం చేయనున్నట్లు సర్పంచ్ చలపతి తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి పనులు సర్పంచ్ చొరవతో పూర్తి కావడం వల్ల ఆ గ్రామ ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు. అంతేకాకుండా గ్రామంలో ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు అధికంగా చేపట్టారు.

## గతాన్ని వదిలేయండి భవిష్యత్తు మనదే

### రాజంపేట నేతలతో వైయస్ జగన్

**రాజంపేట అర్బన్, మే8 ప్రభాతవార్త**

అధికారంలో ఉన్న కాలంలో అధిష్టానం నుంచి అభివృద్ధి ,పార్టీ పరమైన ఆదరణ లేకపోవడం,ఇతర కారణాలు అన్ని గుర్తించామని మరోసారి ఇలాంటి లోపాలు పునరావృతంకావని గతాన్ని వదిలేయాలని, భవిష్యత్తు మనదే అని ధీమాగా ఉండాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాడేపల్లిలో రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని నేతలతో జగన్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట ఎంపీ పివీ మిథున్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, గంటా నరహరిలు పాల్గొన్నారు. అది స్థానం నుంచి అది నాదేశాల మేరకు రాజంపేట తో పాటు కుప్పం ,తిరుపతి, మరికొన్ని మున్సిపాలిటీల నేతలు కూడా పాల్గొన్నట్లు సమాచారం. సందర్భంగా సమావేశానికి వెళ్ళిన ప్రతి ఒక్కరితోను జగన్ ప్రత్యేకంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రాజంపేట మున్సపాలిటీ నుంచి 12 మంది కౌన్సిలర్లు వెళ్లారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో రాజంపేట ఆశించిన అభివృద్ధి కాకపోవడం, పార్టీ పరంగా సముచిత స్థానం కల్పించకపోవడం ఇలాంటి విషయాలు వివరించారు. గతంలో జరిగిన వాటిని వదిలేయాలని ఇక్కడి నుంచి క్రియాశీలకంగా పనిచేసి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. మరలా వైసిపి నే అధికారంలోకి వస్తుందని పార్టీ శ్రేణులు ధీమాగా ఉండాలని జగన్ చెప్పినట్లు సమావేశానికి వెళ్లిన నేతలు చెప్పారు. గతంలో జరిగిన పొరపాట్లు మరోసారి పునరావృతం కానివ్వమని స్పష్టం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని సన్నద్ధం చేయడంలో సమన్వయంగా పనిచేయాలని ఆదేశించారు.



## విద్యతోనే యువతకు భవిత

**జమ్మలమడుగు, మే 8, ప్రభాతవార్త:**

విద్యార్థులు ఉన్నతమైన విద్యాభ్యాసం అభ్యసించి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి తమ జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పీఆర్ హైస్కూలు ఆవరణలో 10వ తరగతి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచి తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తతీసుకురావాలని సూచించారు. అనంతరం పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చొరవతో దారి సమస్య పరిష్కారం

**కలికిరి, మే 8, ప్రభాతవార్త:**

కలెక్టర్ జిల్లాకు పాలనాధికారి సమస్యలు పరిష్కరించడం కోసమే ముందుకు సాగుతున్నారు. 80 సంవత్సరాలుగా దారి ఉంది. అయితే 40 సంవత్సరాలుగా దారి సమస్యను జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ పరిష్కరించారు. మండలంలోని పారపట్ల పంచాయతీ కురవపల్లె గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 205, 207, 218లలో గ్రామ సమీపంలో ఉన్న బాహుదానదికి రైతుల పొలాలకు వెళ్లేందుకు గత 80 సంవత్సరాలుగా దారి ఉంది. ఆ దారిని కొందరు రైతులు దారిపోయిన స్థలం తమ పట్టా భూమిలో ఉందని గత 40 సంవత్సరాలుగా దారిని మూసేశారు. అప్పటి నుంచి రైతులకు తమ పొలాలకు వెళ్లేందుకు 40 కుటుంబాల రైతులకు దారి సమస్య ఏర్పడింది 40 సంవత్సరాలుగా జిల్లా, మండల స్థాయి అధికారులకు రైతులు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. గత నెల క్రితం జిల్లా కలెక్టర్ రెవెన్యూ సదస్సులో భాగంగా పారపట్ల గ్రామానికి విచ్చేశారు. గ్రామస్థులు, రైతులు 80 సంవత్సరాలుగా తమ పొలాలకు దారి ఉందని కొందరు దారి మూసేశారని సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టరుకు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ ఎపారపట్ల గ్రామానికి చెందిన రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి రైతులకు దారి చూపాలని కలికిరి తహసీల్దారు మహేశ్వరీభాయ్‌ని ఆదేశించారు. దీంతో తహసీల్దార్ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్లి రైతులను, ప్రజలను సమావేశపరిచి దారి సమస్య పరిష్కరించేందుకు అధికారులకు సహకరించాలని తహసీల్దార్ కోరారు. 40 సంవత్సరాలుగా ఉన్న దారి సమస్యను జేసీబీల ద్వారా మూసివేసిన దారిని తెరిపించారు. ప్రత్యేక చొరవతో సమస్యను పరిష్కరించడంతో గ్రామస్థులు, రైతుల్లో సంతోషం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పలువురు అధికారులకు మొరపెట్టుకున్నా తమకు దారి చూపలేదని ప్రస్తుతం జిల్లా కలెక్టర్, కలికిరి తహసీల్దార్ మహేశ్వరీ భాయ్ తమకు దారి సమస్య పరిష్కరించి దారిని చూపారన్నారు. రైతులు, గ్రామస్థులు జిల్లా కలెక్టరుకు, తహసీల్దారుకు కృతజ్ఞతలు తెలిపారు.



## అశేష జనవాహిని మధ్య బ్రహ్మ రథోత్సవం

**బ్రహ్మంగారిమఠం, మే 8 ప్రభాతవార్త:**

పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠం లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 332 ఆరాధన గురు పూజ మహోత్స వాల్లో భాగంగా 5వ రోజు గురువారం శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవ విగ్రహాలతో మఠం మాడవీధుల గుండా అశేష జన వాహిని మధ్య బ్రహ్మ రథోత్సవం వేడుకలు కన్నుల పండుగలా వైభవంగా జరిగాయి. మఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పలువురు రూరల్ సి.ఐ. శివ శంకర్ ఎస్సై శివ ప్రసాద్ సిబ్బంది పర్యవేక్ష ణలో ప్రశాంతంగా నిర్వహించారు. మఠం మాడ విధుల గుండా సాగిన రథోత్సవ వేడుకలు వీరబ్రహ్మ నామ స్మరణలతో మార్మోగిపోయింది.5 రోజులపాటు జరిగిన ఉత్సవాలకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మఠం సిబ్బంది పర్యవేక్షణలో వైభవంగా నిర్వహించారు. బ్రహ్మ రధాన్ని శ్రీ ఈశ్వరిదేవి మహాదేవి మఠాధిపతులు శ్రీవీర శివకుమార్ బ్రహ్మరథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూర్వపు మఠాధిపతులు శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వరస్వామి కుమారులు, శ్రీ వెంకటాద్రిస్వామి, వీరభద్రయ్యస్వామి వీరంబట్లయ్య స్వామి, దత్తాత్రేయ స్వాములు బ్రహ్మ రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బద్వేలు ఆర్డీవో, చంద్రమోహన్, సీఐ లు సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో బ్రహ్మంగారిని దర్శించుకుని తరించారు.



## కొత్తూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- బైక్‌ను ఢీకొన్న కంటైనర్ - ముగ్గురు మృతి

**పెండ్లిమర్రి, మే 8, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలం కొత్తూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైకుపై ప్రయాణిస్తున్న వారిని కంటైనర్ ఢీకొనడంతో ఇద్దరు ఇక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతులు వేంపల్లె శ్రీరామ్‌నగర్ గుట్టకు చెందిన బాలయ్య, రాజీవ్ నగర్ కాలనీకి చెందిన మల్లికార్జున, మదనపల్లికి చెందిన మల్లికార్జునలుగా గుర్తించారు. ఘటనా స్థలానికి పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్‌రెడ్డి చేరుకొని పరిశీలించారు. ముగ్గురు మృతితో వారి కుటుంబాల్లో విషాధచాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# అసంపూర్తిగా ఉన్న సచివాలయాలు



ప్రారంభానికి నోచుకోని సచివాలయ భవనం

## ఉద్యోగులు నర్జుబాబు సరే

## అసంపూర్తి నిర్మాణాల సంగతేంటి

**పీలేరు మే 9 ప్రభాతవార్త:**

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలం దించాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. స కాలంలో నిర్దేశించిన సేవలందించేందుకు వీలుగా జనాభా అనుగుణంగా ఉద్యోగులను హేతబద్ధీకరిం చడానికి ప్రభుత్వం అడుగులేస్తోంది. ఈ మేరకు సచి వాలయ ఉద్యోగులను జనరల్ పర్సన్(మల్టీపర్పస్) సర్వన్(టెక్నికల్) విభజించి జనాభా ప్రాతిపదిక హేతుబద్ధీకరించానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జీవో విడుదల చేసి మార్గదర్శకాలను జారీ చేసింది ఒక్కో సచివాలయం నుంచి 12 మంచి ఉద్యోగులు ఉన్నారు. వీరిని ఏబీసీ కేటగిరీలుగా విభజించి పూర్తి జవాబుదారీ తనంగా పని చేయించాలని ప్రభుత్వం తీసుకోనుంది. ఇది ఇలా ఉంటే గత వైకాపా హయాంలో నచివాల యాల భవన నిర్మాణాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకు రావడంలో విఫలమైంది..

### జిల్లాలో సచివాలయాల వివరాలు

మండలాలు 50, పంచామతీలు501, గ్రామ వార్డు నదినాలయాలు410.
మొత్తం ఉద్యోగులు 5.428 మంది..
ఒక్కో నిర్మాణానికి కేటాయించిన నిధులు రూ 48.80 లక్షలు
నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవనాలు289
వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న భవనాలు130

### అంసంపూర్తి భవనాల పరిస్థితి ఏంటి

గ్రామ వార్డు సచివాయాల ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలందించాలని భావించిన ప్రభుత్వానికి భవన సముదాయం సమస్య వెంటాడుతోంది. సచి వాలయాలు అసంపూర్తిగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యాల యాల్లో కార్యాకలాపాలను నిర్వహిస్తున్నారు. అది పట్టణ ప్రాంతాల్లో అయితే వీటి నిర్వహన అస్తవ్యస్తంగా మారి అరకొర సౌకర్యాల నడుమ సచి వాలయాలు నిర్వహిస్తూ నెలకు వేలకు వేలు అద్దెలు చెల్లిస్తూ కాలం వెలదీస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ప్రజలకు మెరుగైన సేవలు అందిం చడంలో ప్రభుత్వ కార్యాలయాలు వెనకబడిపోతున్నాయని ఆరోపణలు వెలువిస్తున్నాయి.

రూ. లక్షల ప్రజాధనం ఖర్చుతో ప్రారంభించిన గ్రామ వార్డు సచివాల యాల నిర్మాణాలు పూర్తి చేసుకున్న చోటు కార్యకలాపాలు ప్రారంభించారు మిగిలిన చోట అసంపూర్తిగా ఉన్న ప్రాంతంలో ఇవి గ్రామానికి దిష్టిబొమ్మలను కొన్ని చోట్ల మొండి గోడలకే పరిమితమై వెక్కిరిస్తున్నట్లు దర్శనమిస్తున్నాయి మరి కొన్నిచోట్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకుని ఆకతాయిలకు ఆగడాలకు అండగా మార్చుకున్నారు. మరికొన్ని గ్రామాల్లో గ్రామ సచివాలయాలు నిర్మాణాలు పూర్తి అయిన కూడా ప్రారంభం కాకుండా అలంకార ప్రాయంగా పడి ఉన్నాయి వీటి వీటి నిర్వహణకు శాఖాపరమైన విధి విధానాలు అందుబాటులోకి రాకపోవడంతో ఉన్న సౌకర్యాల మధ్య అరకొర వసతులతో కార్యాలయ సిబ్బంది నెట్టుకుని వస్తున్నారు కొన్నిచోట్ల ప్రింటర్లు మరికొన్నిచోట ఇంటర్నెట్ పనిచేయని పరిస్థితులు నెలకొన్నాయి పక్కా భవనాలు సిద్ధం చేసి ఉంటే ఈపాటికి లక్షల్లో ప్రజాధనం వృధా కాకుండా ఉండేదని ప్రజలు అంటున్నారు. ఇదిలా ఉంటే గ్రామం వార్డు సచి వాలయాల అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేయడానికి శాఖాపరమైన సమీక్షలు సమావేశాలు సూచనలు మార్గదర్శకాలు ఏమీ లేవని పిఆర్ డీఈ మధుసూదన్ తెలిపారు.

# ఆపరేషన్ సింధూరకు మద్దతుగా ర్యాలీ



**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

భారత సైన్యం యొక్క శౌర్యాన్ని స్మరించుకుంటూ, దేశభక్తిని చాటుతూ అన్నమాచార్య విశ్వవిద్యాలయం గురువారం ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, విభాగాధిపతులు మరియు అనుబంధ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్ల ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో సాగిన ర్యాలీ, భారత రక్షణ బలగాలకు మద్దతుగా నిలిచే విద్యా సముదాయ స్వరాన్ని ప్రతిబింబించింది. ఈ సందర్భంగా అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ మన సైనికులు ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శం అన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఈ. సాయిబాబా రెడ్డి మాట్లాడుతూ, భారత సైనికుల ధైర్యం భారతదేశ బలాన్ని ప్రపంచానికి చాటుతోందని ప్రశంసించారు. రిజిస్ట్రార్ ఎన్. మల్లికార్జున రావు మాట్లాడుతూ, భారతదేశం ఎప్పుడూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమై నిలుస్తుందని, తన సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎస్.ఎమ్.వి. నారాయణ మాట్లాడుతూ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచం ఒకే స్వరంతో ఉండాలని, శాంతి పరిరక్షణకు అంతర్జాతీయ మద్దతు అవసరమన్నారు. ర్యాలీ ముగింపులో దేశ ఐక్యత, సహనం, మరియు సైనిక బలగాలకు అపార మద్దతు అనే స్పష్టమైన సందేశం వెల్లిపించింది. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయం జాతీయ సమగ్రత పట్ల ఉన్న నిబద్ధతను చాటడమే కాకుండా, విపత్తులపై భారతదేశం ఏకతాటిపై ఎలా స్పందిస్తుందో ప్రపంచానికి తెలియజేసింది.

# ప్రతాపం కరుణాకర్ మృతి బాధాకరం

## ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు



**బద్వేల్ అర్బన్ మే 08 ప్రభాతవార్త :**

కీర్తిశేషులు ప్రతాపం కరుణాకర్ మృతి బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు, జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య అన్నారు, గురువారం కరుణాకర్ వైకుంఠ సమారాధన పురస్కరించుకొని మైదుకూరు రోడ్ మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 400 మందికి పైగా ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమం వారి కుమారుడు సాయి సహకారంతో పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం మృతి చెందిన కరుణాకర్ పవిత్రకు ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు, అనంతరం తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలోని అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, ఫ్రూట్స్, తినుబండారాలు వితరణ కార్యక్రమాలు బాలసాయి చేతుల మీదుగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా ఉంటూ కరుణాకర్ అకాల మరణం చాలా బాధాకరమన్నారు వారి వైకుంఠ సమారాధన పురస్కరించుకొని పలువురు ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు రుచికరమైన భోజనం ఫ్రూట్స్ తినుబండారాలు వితరణ చేయడం వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ప్రత్యేక ప్రార్ధనలు చేస్తూ ఆకాంక్షించారు, అనంతరం పి.బాలసాయి మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం సందర్భంగా ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు తమ కుటుంబ సభ్యుల సహకారంతో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తామని వారు తెలిపారు

# ట్యాంకర్‌లతో తాగునీరు సరఫరా

**వేంపల్లె : మే 08 (ప్రభాత వార్త):**



తాగునీటి కోసం మహిళలు ధర్నా చేసిన విషయంపై సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు స్పందించి ఆ ప్రాంతంలో గురువారం ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయించారు. వేసవి కాలం కావడంతో బోర్లలో నీరు అడుగంటి పోయి రాజీవ్ నగర్ కాలనీలోని కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తింది. దీంతో ఆ ప్రాంత మహిళలు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ ఆ ప్రాంతంలో తాత్కాలికంగా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే సమస్య పరిష్కారానికి బోర్ లలో మరికొన్ని పైపులను దింపి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. సర్పంచ్ చొరవ పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

# అర్హులను గుర్తించి పట్టాలు అందిస్తాం



**బద్వేలు, మే 8, ప్రభాతవార్త**

అర్హులైన పేదలను గుర్తించి వారికి పట్టాలు అందజేయడం జరుగుతుందని బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ తెలిపారు. గురువారం ఆయన మండలంలోని ఇంచార్జి తహసిల్దార్ తో గ్రామసభ నిర్వహించిన అనంతరం రెవెన్యూ సిబ్బందితో కలిసి అట్లూరు మండలంలోని ముత్తుకూరు గ్రామంలో పర్యటించి జెడ్ హెచ్ టి సి భూములను సర్వే చేశారు. ఈ భూములపై సమగ్ర సర్వే చేసిన అనంతరం అర్హులకు అందేలా చూస్తామని తెలిపారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఈ కార్యక్రమం చేపడతామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట ఆర్డిఓ వెంట వీఆర్వోలు, సర్వేయర్లు తదితర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# పార్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కమలాపురం మే 08 ప్రభాతవార్త**

చింతకొమ్మదిన్నె మండలం కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్‌లో ఏపీ ఎంఎస్ ఎంఈ పార్క్‌ను గురువారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పరిశ్రమలు స్థాపించేలా కొప్పర్తిలో ఎకరా, అర ఎకరాతో పాటు ఎంత భూమైనా ప్రభుత్వం కేటాయిస్తుందని, ఇండస్ట్రియల్ పార్క్‌లో గదులను ప్రభుత్వమే నిర్మించి వ్యాపారులకు అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ జాతర

**చిట్వేలి, మే 8, ప్రభాతవార్త:**



గ్రామ దేవతగా కొలిచే గంగమ్మ జాతరను చిట్వేలిలో గురువారం గ్రామ మరియు జాతర పెద్దలు ఘనంగా నిర్వహించారు. వేకువుజమనే అమ్మవారిని అలంకరించి ప్రధాన వీది వెంట తీసుకురాగా భక్తులు ముద్ద పెట్టి, జంతువులను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పోతులరాజు ఊరేగింపులో యువత ఉత్సాహంగా పాల్గొంది. ప్రధాన గుడిలో కొలువైన గంగమ్మ తల్లిని వేలాదిమంది భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం పందారపు బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మజ్జిగ, అన్నదానం వితరణ కార్యక్రమాలను దాతలు పెద్ద ఎత్తున చేపట్టారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం ఆయుషును కోరుతూ సాయంత్రం మొలకల కుండలను పిల్లల నెత్తిమీద మోపి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. పలువురు రాజకీయ నాయకులు, అధికారులు జాతర కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జాతర కమిటీ పెద్దలు, గ్రామ పెద్దలు, పోలీస్ యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టింది. మండల వ్యాప్తంగా వేలాదిమంది భక్తులు ఈ జాతర ఉత్సవంలో పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ అద్భుతం

**వేంపల్లి: మే 08 (ప్రభాత వార్త):**



మే 7వ తేదీ తెల్లవారు జామున భారత రక్షణ దళాలు ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించడం అద్భుతం, అభినందనీయం, హర్షణీయం. పాకిస్థాన్ లోని నాలుగు,పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఐదు ఉగ్రవాద శిబిరాల మీద దాడి చేయడం సాహసోపేతం. పాక్ పౌరుల మీద గానీ, పాకిస్థాన్ సైనిక స్థావరాల మీద గానీ దాడి చేయకుండా కేవలం ఉగ్రవాద శిబిరాల మీద మాత్రమే దాడి చేయడం మన రక్షణ దళాల సామర్థ్యానికి, ఖచ్చితత్వానికి నిదర్శనం. మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం. ఉగ్రవాదుల బారినుండి మన పౌరులను రక్షించుకోవడం మన బాధ్యత. ఈ కర్తవ్య నిర్వహణలో మన రక్షణ దళాలు నిర్వహించిన పాత్ర ప్రశంసనీయం. మన రక్షణ దళాలు తీసుకునే ఏ చర్యకైనా కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది. ఈ సమయం లో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పార్టీలకు,మతాలకు, కులాలకు,ప్రాంతాలకు అతీతంగా భారతీయులందరూ ఒక్క త్రాటి పై నిలబడడం గర్వకారణం. ఇప్పటికైనా పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకొని ఆ దేశ అభివృద్ధి పై, ఆ దేశ ప్రజల సుఖ శాంతుల పై దృష్టి సారిస్తే మంచిది.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి



**కలికిరి, మే 8, ప్రభాతవార్త:**

స్థానిక మండల సమైక్య కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని మండల రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని మండల వ్యవసాయాధికారిని మమతారెడ్డి పేర్కొన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంలో ప్రీమాన్ సూన్ డ్రై సోయింగ్‌లో 30 రకాల విత్తనాలు వేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో సార్వత్రిక సూత్రాలు, మహిళా సంఘాలు ఆచరించాల్సిన సప్త సూత్రాలు, ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంలో బాగా పంటలు పండించిన రైతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవో నాగరాజు, ఏపీఎం దేవసేన, రైతు సాధికార సంస్థ మార్కెటింగ్ జిల్లా జూనియర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటీవ్ పవన్, మాస్టర్ ట్రైనర్ సుబ్బరామయ్య, ఆర్ఎస్‌కే సిబ్బంది, ఎంఎస్ ఓబీలు, వీఓ, ఈసీ సభ్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# 11న మర్రిచెట్టు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**లక్కిరెడ్డిపల్లె, మే08,; ప్రభాతవార్త**



11 న కుర్నూతుల క్రాస్ రోడ్డు మర్రిచెట్టు వద్ద వెలసిన శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవమును అంగరంగ వైభవంగా నిర్వహించ తలపెట్టినట్లు ఆలయ అర్చకులు వెంకటనారాయణ శాస్త్రి, ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. శనివారం లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమ లగ్నపత్రికను అర్చకులు సమక్షంలో నిర్వాహకులు రాయించారు. ఈ నెల 11న లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా స్వామి వారి కళ్యాణోత్సవమును నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల ప్రజలు, చౌటపల్లి అనంతపురం గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. కళ్యాణం రోజున దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణతో పాటు స్వామివారి గ్రామోత్సవం అనంతరం, సాసవల చిన్నమ్మ కథను నిర్వహించి తలపెట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాను జీవించి ఉన్నంత వరకు మజ్జిగ పంపిణీ

**పులివెందుల, మే 8,ప్రభాత వార్త:**



తాను జీవించిఉన్నంతవరకు తన సతీమణి స్మారకార్థం ప్రతియేటా, స్వంత ఖర్చులతో, తనకుటుంబసభ్యుల సహకారంతో నిరంతరాయంగా మజ్జిగ చలివేంద్రాన్ని కొనసాగిస్తానని విశ్రాంత ఉద్యోగి బండి రామకృష్ణారెడ్డి అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలోని వినాయక స్వామి ఆలయం సమీపంలోని విజయ డెయిరీ వద్ద అటు వైపు వెల్లే బాటసారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. త్రాగిన బాటసారులంతా మజ్జిగదాతా! సుఖీభ! అని దీవిస్తూ వెళ్తుండడం తనకు ఈకష్టనష్టాలు, వ్యయప్రయాసలు మరిచిపోయేలా, మరింత సేవాతత్పరత పెంపొందించుకోనేలా శక్తినిస్తోందీ అని వార్త ప్రతినిధితో ఆయన అన్నారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ తను ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్ర నిర్వహణలో తనకు నెలరోజుల పాటు అన్ని విధాలా సహాయ,సహకారాలు అందించిన తన కుటుంబసభ్యులు, హితులు, సన్నిహితులు, మిత్రులు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## తితిదే పాలక మండలి సభ్యులు జమ్మలమడుగు పర్యటన

**జమ్మలమడుగు, మే 8, ప్రభాతవార్త:**



తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి జమ్మలమడుగు పర్యటన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, స్థానిక తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డితో కలిసి శ్రీ నారాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ వారితో సమావేశం నిర్వహించారు. అనంతరం రాబోయే రోజుల్లో దేవస్థానం అభివృద్ధి గురించి, నియోజకవర్గంలోని పలు గ్రామాల దేవాలయాల గురించి తెచ్చిన అర్జీలను స్వీకరించి రాబోయే టీటీడీ బోర్డు మీటింగ్‌లో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట మునిగి బీటెక్ విద్యార్థి మృతి

**పులివెందుల,మే 8 , ప్రభాత వార్త:**



వేసవి సెలవులు,ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందడం కోసం సరదాగా ఈతకి వెళ్లి నిండు ప్రాణాలును బలి కొన్న సంఘటన పులివెందులలో చోటు చేసుకుంది. స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లిన నాదెండ్ల అన్వర్ (19)అనే ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గురువారం పెద్దరంగాపురం గ్రామానికి చెందిన నాదెండ్ల చిన్న ఇమాములు, మస్తానమ్మ దంపతులకు ఒక్క గాని ఒక సంతానం అయిన నాదెండ్ల అన్వర్ గ్రామంలోని తోటి స్నేహితులతో కలసి రాయలపురం సమీపంలోని బిర్జీ వద్ద వున్న కుంట లో ఈత ఆడుతూ ప్రమాదవ శాత్తు నీట మునిగి మృతి చెందాడు. అన్వర్ చిత్తూరు జిల్లాలోని పుత్తూరు నందు గల సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ నందు ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. స్థానికులు మృతమృతదేహాన్ని బయటికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఉన్న ఒక కొడుకు మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# విజయవంతంగా ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక శిక్షణా కార్యక్రమం

**పీలేరు మే 9 ప్రభాతవార్త :**

2025, 26 ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికలపై రైతులు, రైతుసేవా కేంద్ర సిబ్బందికి, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసిఎన్ఎఫ్) సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పీలేరులో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ శాఖ, డి.ఆర్.డి.ఏ శాఖ అధికారులు సమన్వయంతో బుధవారం ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యత, ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడమే కాకుండా, కొత్త వ్యవసాయ విధానాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వై.వి. రమణారావు మాట్లాడుతూ పీలేరు మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. ఆయన తెలిపిన ప్రకారం, ముడుపుల వేముల, బోడుమల్లువారిపల్లి గ్రామాలలో 290 మంది రైతులు 235 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తున్నారని అన్నారు. రసాయన ఎరువులు, కీటక నాశకాల వాడకాన్ని తగ్గించడం వల్ల రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించగలుగుతున్నారని వివరించారు. ఈ సందర్భంగా బోడుమల్లు వారిపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ రైతు రేణుక, కుమ్మరపల్లి గ్రామానికి చెందిన రెడ్డి సుబ్రహ్మణ్యం వరిలో ఎకరాకు 40 బస్తాలు దిగుబడి సాధించడాన్ని గుర్తించి, వారిని ప్రత్యేకంగా సన్మానించి ప్రశంసించారు. ఎ.పి.ఎం జవహర్ బాష మాట్లాడుతూ ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక 202526లో తీసుకోవలసిన చర్యలపై రైతులకు క్లుప్తంగా తెలియజేశారు. ఉద్యానవన శాఖాధికారి సుకుమార్ రెడ్డి, ఉద్యానవన పంటలు, కూరగాయల సాగులో పాటించాల్సిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. మాస్టర్ ట్రైనర్ సుధారాణి వివిధ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రదర్శనలు చేపట్టి, రైతులకు ప్రయోగాత్మకంగా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమ ముగింపు సందర్భంగా రైతులచే ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించాలనే సంకల్పంతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ శిక్షణా శిబిరంలో మండల వ్యవసాయ అధికారిణి రమాదేవి, రైతుసేవా కేంద్ర సిబ్బంది, ఏ.పి.సి.ఎన్.ఎఫ్ ప్రతినిధులు, పలువురు రైతులు పాల్గొన్నారు.



ఆదర్శ మహిళా రైతును సత్కరిస్తున్న అధికారులు

# ఆర్టీసీ బస్సు కిందపడి వ్యక్తి మృతి

**బద్వేలు, మే 8 , ప్రభాత వార్త**

బద్వేల్ నుండి కృష్ణం పల్లె చల్లగిరిగెల కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు డిపోలో నుండి బయటికి వచ్చి టర్నింగ్ తిరుగుతూ ఉండగా ఓ వ్యక్తిపై ఫ్రంట్ టైర్ ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందారు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.ఆర్టీసీ బస్సులు బస్టాండ్ నుండి బయటికి వచ్చే మలుపు పాయింట్ వద్ద తోపుడు బండ్లు మరియు డ్రైనేజీ బండలు అడ్డుగా ఉండడంతో ఈ ప్రాంతంలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు వ్యాపారస్తులు, తెలుపుతున్నారు. అధికారులు స్పందించి టర్నింగ్ పాయింట్ వద్ద ఉన్న తోపుడు బండ్లను తొలగించాలని పలువురు తెలియజేస్తున్నారు

# మాజీ ఎమ్మెల్యేని కలిసిన...

**పీలేరు మే 9 ప్రభాతవార్త :**

వైకాపా రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమతులైన పి. హరి ప్రసాద్ రెడ్డి పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఆయన పీలేరులో విలేఖరులతో మాట్లాడుతూ తాను కొత్తగా పార్టీ పదవి పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని నియోజకర్గం మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డిని వాల్మీకిపురంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శాలవా, పుష్ప గుచ్చంతో సత్కరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్ రెడ్డితో పాటు వైకాపా నాయకులు చక్రధర్, లోకనాథ్ రెడ్డి, భువన, ప్రవీణ్ ,సురేష్ నాయక్, లోక, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే చింతలను సత్కరిస్తున్న హరిప్రసాద్ రెడ్డి

# నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

**రాయచోటి మే 7 ప్రభాత వార్త**

ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద ఇళ్ల నిర్మాణాలలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాయచోటి రాజంపేట మదనపల్లి మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బందితో ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. హౌసింగ్ శాఖ ఎ డి సాంబశివయ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నమయ్య జిల్లాలో మండలాల వారీగా ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాల వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 1 2024 నుండి 31 మే 2025 వరకు అన్నమయ్య జిల్లాలో పూర్తవ్వాల్సిన ఇళ్ళు 12571 ఉండగా అందులో 5232 పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ళ నిర్మాణాలను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు హౌసింగ్ శాఖ సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు అందించే అదనపు ఆర్థిక సహాయాన్ని అందుకున్న లబ్ధిదారులపై దృష్టి సారించి వారి ఇళ్ళను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారంలో రెండు రోజులు ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించాలని హౌసింగ్ శాఖ ఈఈ లను ఆదేశించారు. అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# ఉపాధి హామీ పనులపై సమీక్ష

**దువ్వూరు, మే 08, ప్రభాతవార్త:**



స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవన్‌లో గురువారం మండలంలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులపై ఎంపీడీఓ రామకృష్ణ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఈ సంధబ్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 23గ్రామ పంచాయతీల్లోనూ పనిచేసే శ్రామికుల సంఖ్యను పెంచాలన్నారు. ప్రస్తుతం మండలంలో 4వేల మంది పనిచేస్తున్నారని, ఈ సంఖ్యను 6వేలకు పెంచాలన్నారు. అలాగే పనిచేసే శ్రామికులకు ప్రతి రోజు 300రూపాయలు తగ్గకుండా వేతనం అందే విధంగా పనులు చేయించాలన్నారు. ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పశువుల నీటి తొట్టుల నిర్మాణం, ఇంకుడు గుంతలు, పంట కుంటలు వంటి వాటిని పూర్తి చేయాలన్నారు. అలాగే ఉపాధి హామీ ద్వారా ఉద్యాణవన పంటలకు ప్రోత్సాహకాలు ఉన్నాయని వాటిని రైతుల దృష్టికి తీసుకువెల్లి పంట తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ లక్ష్మినారాయణ, ఈసి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# 104ద్వారా మెరుగైన వైద్య సేవలు

**దువ్వూరు, మే 08, ప్రభాతవార్త:**

ప్రభుత్వం పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు గాను 104వాహనాన్ని ప్రవేశపెట్టిందని దీని ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని వైద్యాధికారి డాక్టర్ షేక్ రోషిణి అన్నారు. గురు వారం మండలంలోని చిన్న సింగనపల్లె గ్రామంలో వైద్య సేవలు అందజేశారు. 104 వాహణం ద్వారా 14రకాల వైద్య పరీక్షలు, 65రకాల మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. గర్భవతులు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఓ విజయకుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

రాయచోటి, మే 08 ప్రభాతవార్త

జిల్లాలో ఈ నెల 12 నుంచి 20 వ తేది వరకు ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్లోని జిల్లా రెవె న్యూ అధికారి చాంబర్లో జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు ఇంట ర్మీడియట్, జిల్లా విద్యా శాఖ కమిటీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలలో మొత్తం 13,978 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు రాయడం జరుగు తుందన్నారు. ఈ నెల 12 నుంచి 20 వ తేది వరకు ఇంటర్మీడియట్ సప్లిమెం టరీ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని ఉదయం 9 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. కావున పరీక్షకు హాజరు విద్యార్థిని విద్యార్థులు నిర్ణిత సమయంలోగా పరీక్షా కేంద్రానికి రావాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉం చుకొని పరీక్షా కేంద్రాలలో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాలను భద్రపరిచిన స్ట్రోరేజ్ పా యింట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సూచించారు. అలాగే పరీక్షలు జరిగే రోజు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎటు



వంటి సందర్భంలో కూడా డిజిటల్ ఇన్సు మెంట్స్ (electronic devices) లేదా మొబైల్ ఫోన్స్ అనుమతించబడవు. కావున విద్యార్థిని వి ద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఎటువంటి సందర్భంలో మొబైల్ ఫోన్స్ తీసుకొని రాకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఎవరైనా విద్యార్థిని విద్యార్థులు అస్వ స్థత కు గురైన యెడల ప్రాథమిక చికిత్స అందించేలా కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకో వాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, డిఈఓ, పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, మెడికల్, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ్రాయుడి పార్థివదేహానికి నివాళి



రాయచోటి మే 8 ప్రభాతవార్త

మాజీ పార్లమెంటు మరియు అసెంబ్లీ సభ్యుడు, సుదీర్ఘకాల రాజకీయ జీవి తాన్ని గడిపిన నేత సుగవాసి పాలకొండ్రాయుడు పరమపదించిన సందర్భంగా ఆయన పార్థివ దేహానికి శ్రీ సాయి విద్యాసంస్థల అధినేత కే.పీ.వి. సుబ్బయ్య ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పాలకొండ్రాయుడి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అందుబా టులో ఉంటూ, ప్రజాసేవకు ఆయన అంకితంగా పనిచేశారనీ, ఆయన సేవలు చిరస్మరణీయమవుతాయనీ గుర్తు చేశారు. పాలకొండ్రాయుడి కుటుంబ సభ్యు లకు, బంధువులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కే.పీ.వీ సుబ్బయ్య, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, కళా శాల సిబ్బంది పాల్గొన్నారు.

## పించా డ్యాం ప్రస్తుత నీటిమట్టం

సుండుపల్లి, మే 08, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముడుంపాడు గ్రామంలో పింఛ ప్రాజెక్టు నందు ఇటీ వల ఓ మోస్తారుగా కురిసిన వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి నీళ్లు రావడంతో నీటిమట్టం పెరిగిందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర నాయక్ తెలి యజేశారు. ప్రస్తుతం126 క్యూసెక్స్ నీరు వస్తుందని ప్రస్తుత నీటిమట్టం 987.20 నీరు ఉందని, లీకేజీ ద్వారా 3 క్యూసెక్స్ నీరు, కుడికాలు ద్వారా 4 క్యూసెక్స్ నీరు అవుట్ ఫ్లో వెళుతుందని ఆయన తెలియజేశారు.

## సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన



కమలాపురం మే 08 ప్రభాత వార్త

చింతకొమ్మదిన్నె మండలం ఇందిరా నగర్ కార్పొరేషన్ పరిదిలో 20 లక్షల తో సీసీ రోడ్లు ఎమ్మెల్యే కొత్త కృష్ణ చైతన్య రెడ్డి కు శంకస్థాపన చేశారు. అ నంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఇందిరా నగర్ అభి వృద్ధి గాలికి వదిలేసింది ఇక్కడ అందరూ కొత్తవారు ఓట్లు రావు అని వారికీ అనుకూలంగా ఉన్న వారికే పనులు చేశారు నేడు మేము ఆలా కాకుండా ఒక ప్రణాళిక రూపొందించి ఇందిరానగర్‌ను అభివృద్ధి దిశగా అడుగులు వేస్తు న్నాము ఇక్కడే కాకుండా ఇందిరా నగర్ లో మరో అయిదు చోట్ల సీసీ రోడ్లు డ్రైనేజి మంచి నీటి పైపు లైన్ పనులు త్వరలో మొదలు పెడతాము అని తెలియజేశారు. అనంతరం ఇందిరా నగర ప్రజల సమస్యలు తెలుసుకోని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపి కానివి త్వరగా పని చేసి వారికీ పరిష్కారం చూపించాలి ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల జోరు పెంచాలి

తంబళ్లపల్లె మే 8 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో ఉపాధి హామీ కరువు పనుల జోరు పెంచాలని జిల్లా డ్వామా పీడీ వెంకటరత్నం ఏపీడి నందకుమార్ రెడ్డి, ఏపీవో అంజనప్పలను ఆదేశించారు. ఆయన గురువారం మండలంలోని రెడ్డి కోట పంచాయతీ రెడ్డికోట కాలువ లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి పనులలో వే గం పెంచాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులతో ప్రతి ఒక్కరికి పని కల్పించి వలస నివారణకు సహకరించాలన్నారు. రైతుల పండ్ల తోటలలో ఇంకుడు గుంతలు తవ్వడం శ్రేయస్కరమని భవిష్యత్తులో పండ్ల తోటలకు నీటి ఎద్దడి నివారణ జరుగుతుందన్నారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ బాల గంగాధర్, క్షేత్ర సహాయకుడు సాయి ప్రసాద్ కూలీలు ఉన్నారు.

## పాలకొండరాయుడు మృతి తీరని లోటు

తంబళ్లపల్లె మే 8 ప్రభాతవార్త :



రాజంపేట పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీకి కొండంత అండగా నాటికి నేటికీ సుగవాసి పాలకొండ రాయుడు కుటుంబం ఉండేదని నేడు పాలకొండ రాయుడు మృతి పార్టీకి తీరని లోటని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విదేశీ పర్యటన నుండి నేరుగా సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడుతో కలిసి రాయచోటికి వెళ్లి సుగవాసి పాలకొండ్రాయుడు భౌతిక కాయంకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి ఆ యన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కాకలు తీరిన రాజకీయ ఉద్దండుడు సుగవాసి పాలకొండ రాయుడు తెలుగుదేశం పార్టీకి దశాబ్దాలుగా సింహ స్వప్నంలా రాజంపేట పరిధిలో తిరు గులేని నాయకుడిగా పార్టీకి కొండంత అండగా నిలిచి సేవలు అందించిన ఘ నత ఆయన దక్కించుకున్నట్లు చెప్పారు. నేటికీ సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొని సేవలందిస్తున్నట్లు కొనియాడారు. ఆయన వెంట కురబలకోట మండల పార్టీ అధ్యక్షుడు సురేంద్ర, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఆన్లైన్ నమోదు గడువులు పొడిగించాలి

ఎడ్యుకేషన్ మే 8 ప్రభాతవార్త :



ఎస్.సి. కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం ఆన్లైన్ నమోదు గడువును పొడిగించాలని కోరుతూ ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి, యువజన సంఘం(పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో ఎస్.సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. రాజ్యలక్ష్మి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ 2025,26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దళిత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాల మంజూరు కోసం ప్రకటన చేయడం జరిగిందని, రుణాల కోసం లబ్దిదారులను ఏప్రిల్ 15 నుండి మే 10 లోపు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని పత్రికా ప్రక టన చేయడం జరిగిందని, ప్రకటన వచ్చినప్పటి నుండి చాలా రోజులు ఆన్లైన్లో సర్వర్ అంతరాయం కలిగింది,అలాగే లబ్దిదారులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు మీసేవ నందు మంజూరు కావడానికి వారం పది రోజులు సమయం పడుతుందన్నారు, గతంలో సబ్సిడీ రుణాలు కోసం నమోదు చేసుకొని రుణా లు మంజూరు కాక వున్న లబ్దిదారులు తిరిగి ఇప్పుడు దరఖాస్తు చేసుకోవడానికి ఆన్లైన్లో గత దరఖాస్తును తొలగించాలని తెలియజేస్తుందని వారు తెలిపారు, వీ టన్నింటికి కారణంగా ప్రస్తుతం ప్రకటించిన సమయం సరిపోక జిల్లా వ్యాప్తం గా చాలా మంది లబ్దిదారులు ఆన్లైన్ నమోదు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓ రుగంటి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు

కమలాపురం మే 08 ప్రభాత వార్త



మండలం పరిధిలో పందిళ్ళపల్లె రోడ్డు ప్రక్కన ఉన్న కోర్ లాజిస్టిక్ కంపెనీ దగ్గర కడప వైపు నుండి వస్తున్న కారును ఎర్రగుంట్ల వైపు నుండి వస్తుండిన తుఫాన్ వాహనం ఢీ కొట్టిన సంఘటన లో కారులో ప్రయాణిస్తున్న నంద్యాల నిర్మల 40, భర్త బ్రహ్మానందరెడ్డి, క్రాంతి నగర్ ఎర్రగుంట్ల టౌన్ అను మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, అదే కారులో ఉం డిన మృతి చెందిన మహిళ భర్తకు మరియు ఇద్దరు పిల్లలకు చిన్న చిన్న గా యాలు అయ్యాయి, ఇదే ప్రమాదంలో తుఫాను డ్రైవర్ అయిన చెప్పలి నరసిం హులు కు గాయాలు అయినట్లుగా క్షతగాత్రులను ప్రొద్దుటూరు ఓ ప్రైవేట్ ఆ సుపత్రికి తరలించిన అలాగే మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరుకు తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస ఐ విద్యాసాగర్ తెలిపారు. అలాగే కమలాపురం ఎస్ఐ తన సిబ్బంది తోటి సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## సోషల్‌మీడియా పోస్టులతో పార్టీకి ప్రమాదం

### టిడిపి పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, మే 8 ప్రభాతవార్త :

సోషల్‌మీడియాలో పోస్టులతో పార్టీ ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదం ఉందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. గురువారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్‌ఆర్ సిపిలో క్రియా శీలకంగా ఉన్న మదనపల్లెకు చెందిన దినేష్‌రెడ్డికి అధికారిక పదవి కేటాయిం చారని తెలిసిన వెంటనే టిడిపి శ్రేణులు నిరసనలు తెలపడంతో ఆ పదవిని ని లుపుదల చేసినట్లు పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసిందన్నారు. అయితే దినేష్‌రెడ్డి తనకు జిల్లా లీగల్‌సెల్ ప్రతినిధిగా పదవి లభించిందని ఎమ్మెల్యే షా జహాన్‌బాషాను కలవడంతో ఆయన ఆశ్చర్యపోయారన్నారు. తనకు తెలియకుం డా మదనపల్లెకు చెందిన వ్యక్తికి పదవులు రావడం పట్ల ఆయన ఆరా తీశా రన్నారు. దినేష్‌రెడ్డికి పదవులు కేటాయింపులో ఎమ్మెల్యే ప్రమేయం ఏమాత్రం లేదన్నారు. ఆయన ఎమ్మెల్యేను కలిసినపుడు సోషల్‌మీడియాలో పోస్టులు పె ట్టి గందరగోళ పరిస్థితులు నెలకొల్పారన్నారు. టిడిపికి చెందిన ఓ నాయకుడు జిల్లా మంత్రి సిఫారసుతో ఈ పదవిని ఇప్పించినట్లు తెలిసిందన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు నవీన్‌చౌదరి, మాజీ సర్పంచ్ రాజన్న, బాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కమీషనర్‌చే మున్సిపల్ మాస్టర్‌ప్లాన్ మ్యాప్ ఆవిష్కరణ

మదనపల్లె, మే 8 ప్రభాతవార్త :

మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో గురువారం మాస్టర్ ప్లాన్ మ్యాప్‌ను కమీషనర్ ప్రమీల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్ట ణంలో 35వార్డులు, 44 సచివాలయాలు ఉన్నాయని, 14.2చదరపు కిలోమీ టర్ల విస్తీర్ణం పట్టణం కలిగి ఉందని, సుమారు రెండులక్షలకు పైగా జనాభా ఉన్నారన్నారు. పట్టణంలో గృహ, వాణిజ్య సముదాయాల నిర్మాణాలకు సంబంధించి మున్సిపల్ అడ్మినిస్టేట్ ప్రకారం మాస్టర్‌ప్లాన్ ఆధారంగా చేసుకొని అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ప్రతి 20ఏళ్ళకు ఒక్కసారి మున్సి పాలిటికి సంబంధించి మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించి క్షేత్రస్థాయిలో అమలకు డ్రాఫ్ట్ ప్లాన్‌లను ప్రజల పరిశీలనకు ఉంచి, అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని డిటిసిపి అనుభందంతో అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కా ర్యక్రమంలో టిపిఓ జకీరా, సర్వేయర్ రెడ్డమ్మ, సెక్రటరీలు పాల్గొన్నారు.



మ్యాప్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## తండాలో ఎక్సైజ్ అధికారులు కార్డెన్ సెర్చ్

### 500 లీటర్ల సారా ఊట ధ్వంసం

మదనపల్లి క్రైమ్, మే 8 ప్రభాతవార్త.



ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నారమాకుల తండాలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇ తనికి గ్రామం బయట సారా ఓటు ఉన్నట్లు గుర్తించి దాన్ని ధ్వంసం చేశారు. కాటన్ సెర్చ్ లో పాల్గొన్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ రావు మా ట్లాడుతూ నారమాకుల తాండ లో గతంలో అత్యధికంగా సారావిక్రయాలు ఉండడంతో ఈ ప్రాంతంలో తరచూ దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్ప టికే 95 శాతం సారా విక్రయాలను అరికట్టడం జరిగిందన్నారు. నవోదయం కార్యక్రమం ద్వారానే సారావిక్రయాలను పూర్తిగా అరికట్ట కలుగుతున్నామ న్నారు. సారా విక్రయదారులపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. అక్ర మంగా సారా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారిపై పీడీ యాక్ట్ కూడా ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో ఏఈఎస్ జోగేంద్ర, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు భీమలింగ, మల్లయ్య, నాగేంద్రమ్మ, సంబంధిత తాలూకా ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయం సత్ఫలితాలనిస్తోంది

మదనపల్లి క్రైమ్, మే 8 ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయ సత్ఫలితాలనుస్తోందని జిల్లా ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ రావు తెలిపారు. గురువారం ఆయన మదనపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నవోదయం ప్రారంభించినప్పటి నుండి సారా తయారీ మరియు అమ్మకాలు గణనీయంగా తగ్గాయన్నారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా ఇప్పటివ రకు 324 మందికి ఉపాధి అవకాశాలకు జిల్లా కలెక్టర్కు సిఫారసు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా సారా తయారీ స్థావరాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ముఖ్యంగా నారమాకుల తాండ, దిగువ మేకలవారి పల్లి, ఎగువ మేకలవారి పల్లి, జిల్లేడు మంద, మరిమాకుల పల్లి, ఎనుగుండం పా లెం ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగుతోందన్నారు. ఈ ప్రాంతాల్లో తర చూ దాడులు నిర్వహిస్తునమన్నారు. నవోదయం కార్యక్రమం ద్వారా సారా తయారీని పూర్తిగా అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ప్రజలు చట్టవిరుద్ధమైన కా ర్యకలాపాలకు దూరంగా ఉండేలా ప్రోత్సహిస్తున్నామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఎస్ జోగేంద్ర, మదనపల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ భీమ లింగ, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ధ్యేయంగా పనిచేయండి

ముద్దనూరు, మే 08, ప్రభాతవార్త



మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నీ నాలుగు రోడ్ల కోడలి సమీపంలో పారిశుద్ధ కార్మికులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను జమ్మలమడుగు డివిజన్ అధికారి తిమ్మక్క గురువారం నాడు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా తడి పొడి చెత్తను వేరు చేసి ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్ర తిరోజు పట్టణంలో చెత్తను సేకరించి సంపద కేంద్రాల నుంచి అధిక సంపద సృష్టించాలని సిబ్బందికి సూచించారు. పట్టణంలోనీ వీధులలో సందర్శించి పా రిశుద్ధ్య కార్మికుల పనితీరును గృహ యజమానులతో ఆరాధిశారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసిం హులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థినికి స్కాలర్షిప్ మంజూరు

కురబలకోట మే 8 ప్రభాతవార్త



మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ మొదటి సంవత్సరం చదువుతున్న పి నందినికి ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ప్రతిష్టాత్మకమైన శీగినిలీ స్టార్స్ వారు స్కాలర్షి ప్‌ను అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఇ న్ఫోసిస్ ఫౌండేషన్ వారి ప్రతిష్టాత్మకమైన శీగినిలీ స్టార్స్ స్కాలర్‌షిప్ కు ఎం పికైన విద్యార్థుల్లో మన పి.నందిని ఒకరుగా ఎంపికైనందుకు గర్వంగా ఉంది అని స్టూడెంట్స్ వెల్ఫేర్ సెల్ ఇంచార్జి డాక్టర్ సమీనా తెలియజేశారు. పి.నం దిని కష్టపడి సాధించిన అర్హత, అకాడమిక్ ప్రతిభ మరియు వ్యక్తిగత లక్ష్యాల ద్వారా 67,500/ రూపాయలు స్కాలర్‌షిప్‌కి ఎంపిక కావడం జరిగింది . ఇ న్ఫోసిస్ ఫౌండేషన్ అందించే ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు గ్రామీణ మరియు సామాజికంగా వెనుకబడిన విద్యార్థులకు ఆశాజ్యోతి వలె నిలుస్తు న్నాయి అని అన్నారు. స్కాలర్షిప్ సాధించిన విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్, కరెస్పాండంట్ విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల తదితరులు అభినందనలు తెలియజేశారు.

## అన్ని అనుమతులు ఉన్నాయి

మదనపల్లి క్రైమ్, మే 8 ప్రభాతవార్త.



తమ పాఠశాలపై కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ కరస్పాండెంట్స్ అమృత, శ్రీదేవిలు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల నిర్వహణకు సీబీఎస్సీ బోర్డు నుంచి అన్ని అనుమతులు ఉన్నాయ న్నారు. కొందరు తమ స్కూల్ పై చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని వారు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమకు పూర్తిగా సహకరిస్తు న్నారని వారు తెలిపారు. వాస్తవాలను తెలుసుకోకుండా నిరాధారమైన ఆరో పణలు చేస్తున్నారని విమర్శించారు. పాఠశాల పట్ల అపోహలు సృష్టించే ప్రయ త్నం చేయటం మానుకోవాలని హితువు పలికారు. తమ పాఠశాల నిబంధ నలకు అనుగుణంగా, పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యను అం దిస్తున్నామన్నారు. దుష్ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.

## 12, 13వ తేదీల్లో గాలివీటమ్మ తిరుణాల

గాలివీడు, మే 8(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని పవిత్ర కుషావతి నదీతీరాన వెలసిన గాలివీటమ్మ తిరుణాల ఈ నెల 12, 13వ తేదీలలో జరుపుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తేదీ సోమవారం సిద్దలకూడు నైవేద్యంతో తిరుణాల మహోత్సవానికి అంకురార్పణ చేసి, అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలతో విద్యుత్‌కాంతులతో మిరిమిట్లు గొలిపే చాందినీబండ్ల ఊరేగింపుతో నిండు తిరుణాలగా మారుతుంది. 13వ తేదీ ఉదయం స్త్రీలు బోనాల రూపంలో మొక్కులు చెల్లించుకుని, అసాదుని కథతో తిరుణాల ఘట్టం చివరి అంకానికి చేరుకుంటుందన్నారు. అందులో భాగంగా ఈ నెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు అమ్మవారి సోలెం గ్రామాల్లో తిప్పనున్నట్లు వారు తెలిపారు.

## చిన్న తరహా పరిశ్రమలకు రాయితీతో రుణాలు

ముద్దనూరు,మే08, ప్రభాతవార్త:

మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను చిన్న తరహా దుకాణాలు ఏర్పరచుకొనుటకు రాయితీతో రుణాలు మంజూరు చేస్తు న్న ట్లు ఎంపీడీవో ముకుందా రెడ్డి గురువారం నాడు ప్రకటనలో తెలిపారు. పరిశ్ర మల అర్హతను బట్టి ఐదు లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు వివరిం చారు. ఈ అవకాశాన్ని మండల మైనార్టీ సభ్యులు సద్వినియోగప రచుకోవాలని కోరారు.

## ఆదమరిస్తే అంతే సంగతులు..

లక్కిరెడ్డిపల్లె, మే 08 ప్రభాతవార్త



రాయచోటి లక్కిరెడ్డిపల్లె మార్గమధ్యమంలోని లక్కిరెడ్డిపల్లి కు కూత వేటు దూరంలో పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఆనుకుని హైవే కాంట్రాక్టర్ రోడ్డు పనుల్లో భాగంగా మట్టిని తొలి చదును చేశారు. ట్రాన్స్ఫార్మర్ రోడ్డుకి ఆనుకుని ఉండడంతో అటువైపు వెళ్లే ప్రయాణికులు జర జాగ్రత్త పా టించకపోతే ఆదమరిస్తే మాత్రం అంతే సంగతులు. రాత్రి సమయాల్లో పొ రపాటున గ్రహపాటున్న ట్రాన్స్ఫార్మర్ ఢీకుంటే మాత్రం జరగాల్సిన నష్టం జరి గిపోయి ప్రయాణికులు ప్రాణాలు గాలిలో కలవక తప్పదు. నాలుగు రోజులుగా రోడ్డుకు ఆనుకుని ట్రాన్స్ఫార్మర్ కనిపిస్తున్న అటు హైవే కాంట్రాక్టర్ గాని ట్రా న్స్కో అధికారులు కానీ ఏ మాత్రం పట్టించుకోకపోవడం వారి అలసత్వానికి నిదర్శనంగా మారింది. జరగాల్సిన నష్టం జరగకముందే ట్రాన్స్కో అధికారులు మేల్కొని ట్రాన్స్ఫార్మర్ను మరొక ప్రదేశంలో మార్చాలని వాహనదారులు, ప్ర జలు పేర్కొంటున్నారు.

## హత్య కేసు లో నిందితుడు అరెస్ట్

మదనపల్లె క్రైమ్, మే 8 ప్రభాతవార్త.



హత్య కేసులో నిందితుని అరెస్ట్ చేసి డిమాండ్ కు తరలించినట్లు మదనపల్లి రెండవ పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బసినికొండకు చెందిన బాలాంజనేయులు అలియాస్ బాల (38) రెండవ తేదీ అదే ప్రాంతం కు చెందిన సునీల్ ను బండరాయితో కొట్టి హత్య చేశాడు. ఈ కేసులో సునీల్ అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రెండో పట్టణ సీఐ రామచంద్ర, బాలాంజనేయులు అరెస్ట్ చేశారు. మృతుడు సునీల్ మరియు ముద్దాయి బాల అంజినేయులు ఇద్దరూ బసినికొండ కాలనీకి చెందినవారే. 2020లో సునీల్ అక్క శశికళ ఇంట్లో ఒం టరిగా ఉండగా, ముద్దాయి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీనిని ప్రశ్నించి న సునీల్‌ను బాల అంజినేయులు బీరు సీసాతో పొడిచి గాయపరిచాడు. ఈ ఘటనపై అప్పట్లో మదనపల్లి తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. అయితే, కోర్టులో ఈ కేసు కొట్టివేయబడింది. ఇటీవల రెండు వారల క్రితం మ ళ్లీ ముద్దాయి బాల అంజినేయులు సునీల్ అక్కతో అసభ్యంగా మాట్లాడాడు. దీంతో ఆగ్రహించిన సునీల్ అతడిని కొట్టి హెచ్చరించాడు. ఈ అవమానానికి ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలని భావించిన బాల అంజినేయులు, సునీల్‌తో స్నేహం నటించాడు. అప్పుడప్పుడు అతనికి మద్యం తాగించేవాడు. ఈ నెల 2వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో, ముద్దాయి బాల అం జినేయులు మద్యం తీసుకుని, సునీల్‌కు కూడా తాగిపిస్తానని చెప్పి మదనపల్లి టౌన్‌లోని ఎన్జీఆర్ కళ్యాణ మండపం నుంచి శేషప్పతోట, చర్చ్ వెనుకవైపు గల చింత చెట్టు వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ సునీల్‌కు ఎక్కువగా మద్యం తాగించి, పక్కనే ఉన్న బండరాయి, సిమెంట్ దిమ్మతో కొట్టి చంపి పరారయ్యాడు. డి ఎస్ పి ఎస్. మహేంద్ర, మదనపల్లి 2 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రామచంద్ర లు దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో భాగంగా, నిందితుడు బాల అంజినే యులును మదనపల్లిపుంగనూరు రోడ్డులోని మదనపల్లి అటవీశాఖ నగర వ నము (సిటీ పార్క్) వద్ద అరెస్టు చేశారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కో ర్టుకు తరలించారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ

రామసముద్రం మే 8ప్రభాతవార్త



మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ గురువారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డ్ లను పరిశీలించారు. కర్ణాటక భార్డర్ చెక్ పోస్ట్ లను పరిశీలించారు. సీఐ సత్య నారాయణ మా ట్లాడుతూ దేశ సరిహద్దుల వెంట ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పోలీస్ శాఖ పౌరుల రక్షణ, శాంతిభద్రత రక్షణలో ముందస్తు భద్రత చర్యలు తీసుకో వడం జరిగిందని సీఐ తెలిపారు. మండలం కర్ణాటక భార్డర్‌లో సిబ్బందిని అం దరినీ అప్రమత్తం చేశామనీ,ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా పోలీసులకు సెలవులు రద్దు చేసామని విధుల్లో ఉండేలా ఆదేశాలు ఇచ్చామని,కర్ణాటక భార్డర్ తనిఖీలు నిర్వహిస్తున్నామనీ సీఐ అన్నారు. అనుమానితుల సమాచారం పోలీసు వారికి తెలియపరచాలనీ అన్నారు. సోషల్ మీడియా పై పోలీస్ శాఖ పూర్తి స్థాయి ని ఘా ఉంచామని సీఐ సత్యనారాయణ తెలిపినారు. బి టెక్, ఇంటర్ చదివే పిల్లలు పై తల్లిదండ్రులు ఒక కన్ను వేసి ఉంచాలని ఫోన్ ఎవరితో మాట్లాడు తున్నారని వారిని అడగాలన్నారు. వారి చదివే కాలేజి వెళ్లి ప్రిన్సిపాల్ ని అ డగాలని మా పిల్లలు కాలేజికి టైమ్ కు వస్తున్నారా అడిగి తెలుసు కోవాలని తల్లి దండ్రులకు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ సత్యనారాయణ హెడ్ కా నిస్టేబుల్ లోకేష్ గంగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వేంపల్లి పంచాయతీ సిబ్బందికి జీతాలు చెల్లించాలి

### జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ సవిత ను కోరిన జయచంద్రారెడ్డి

వేంపల్లి : మే 08 (ప్రభాత వార్త):

విజయవాడ లోని ఏపి సెక్రటరీయేట్ లో కడప జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ సవిత ను గురువారం వేంపల్లి వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి కలిశారు. అనంతరం శాలువ కప్పి సన్మానించారు. పులివెందుల నియోజకవర్గంలోనే మేజర్ పంచాయతీ అయిన వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని కార్మికులకు 6 నెలలు గడుస్తున్నా జీతాలు చెల్లించలే దని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 6 నెలలుగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇ బ్బందులకు గురవుతున్నారని తెలిపారు. జీతాలు రాకపోవడంతో గృహ అవస రాల ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు వంటి అవసరాలు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి సవిత కడ ప జిల్లా కలెక్టర్ చెరుకూరి. శ్రీధర్ , మున్సిపల్ కమిషనర్ ల దృష్టికి తీసుకెళ్లి కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు జయచంద్రారెడ్డి తెలిపారు. అలాగే సెక్రటరీయేట్ లో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. వేంపల్లి లో నూ తనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ ను ప్రారంభించాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్ వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జ యచంద్రారెడ్డి తెలిపారు. ఆయన వెంట టీడీపీ యువ నాయకులు సింగారెడ్డి జయశంకర్ రెడ్డి (చిన్న) తదితరులు ఉన్నారు.



మంత్రి సవిత తో మాట్లాడుతున్న జయ చంద్రా రెడ్డి.

